RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ




తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి198 పేజీలు 04 ఆదివారం04జనవరి2026







## తెలంగాణలో పొగమంచు ముసుగు..

మన సాక్షి గొంతుక డెస్క్ తెలంగాణలో కూడా వాతావరణ పరిస్థితి దాదాపు ఇలాగే ఉంది. హైదరాబాద్ వాతావరణ కేంద్రం నివేదిక ప్రకారం.. రాష్ట్రంలో తూర్పు, ఆగ్నేయ దిశల నుంచి గాలులు వీస్తున్నాయి. దీనివల్ల శని, ఆది, సోమవారాల్లో రాష్ట్రవ్యాప్తంగా పొడి వాతావరణం ఉంటుంది. రాబోయే రెండు రోజుల్లో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో పొగమంచు కురిసే అవకాశం ఉందని, వాహనదారులు జాగ్రత్తగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. రాత్రి వేళల్లో చలి తీవ్రత మళ్లీ పుంజుకునే అవకాశం కనిపిస్తోంది.

# ఆ అంజన్న దయవల్లే బతికాను..

మన సాక్షి గొంతుక డెస్క్ ఆంధ్ర ప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాన్ జగిత్యాల జిల్లాలోని ప్రసిద్ద కొండ గట్టు ఆలయంను సందర్శించారు.ప్రత్యేక హెలికాప్టర్ లో పవన్ కళ్యాణ్ కొండ గట్టుకు చేరుకున్నారు. ఈ క్రమంలో అధికారులు ప్రత్యేకంగా భద్రత చర్యలు చేపట్టారు. ఆలయ అధికారులు, పండితులు ఏపీ డిప్యూటీ సీఎంకు సంప్రదాయంగా స్వాగతం పలికారు.ఆ తర్వాత పవన్ కళ్యాణ్ తో అంజన్న ఆలయంలో ప్రత్యేకంగా పూజలు చేయించారు. తన ఇష్టమైన దైవం అంజన్న ఆలయంలో పవన్ కళ్యాణ్ ధ్యానం, పూజలు చేసి, మొక్కులు తీర్చుకున్నారు.తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) సాయంతో కేటాయించిన రూ.35.19 కోట్ల నిధులతో కొండగట్టులో నిర్మించనున్న ధర్మశాల, దీక్ష విరమణ మండపం కోసం భూమి పూజ నిర్వహించారు. గతంలో జరిగిన విద్యుత్ ప్రమాదం నుంచి తనను ఆ అంజన్నే కాపాడారని కామెంట్స్ చేశారు. ఆయన దయవల్లే పెనుప్రమాదం నుంచి బైటపడినట్లు చెప్పారు. అంజన్నకు సేవచేసే భాగ్యం తనకు రావడం పూర్వజన్మ పుణ్యమన్నారు.

## జగన్ కు సహకరించింది కేసీఆరే



మన సాక్షి గొంతుక డెస్క్ బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక పదేళ్లలో ఏపీ అక్రమంగా 1200టీఎంసీలు తరలించుకుపోయిందన్నారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. కృష్ణా జలాలపై అసెంబ్లీలో పవర్ పాయింట్ ప్రజంటేషన్ సందర్భంగారాయల సీమ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం కు ఆనాడు జగన్ కు సహకరించింది కేసీఆరేనని చెప్పారు.



# వెనిజులాపై విరుచుకుపడ్డ అమెరికా

మన సాక్షి గొంతుక డెస్క్ వెనిజులాపై అగ్రరాజ్యం అమెరికా దాడి చేసింది.అంతర్జాతీయ రాజకీయాల్లో సంచలనం చోటుచేసుకుంది. వెనిజులా రాజధాని కరాకస్పై అమెరికా ఎయిర్ ఫోర్స్ దాడులు నిర్వహించినట్లు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ శనివారం ప్రకటించాడు.ఈ ఆపరేషన్లో వెనిజులా అధ్యక్షుడు నికోలస్ మదురో, అతని భార్యను అమెరికా దళాలు అదుపులోకి తీసుకుని, దేశం దాటించినట్లు ట్రంప్ తన 'ట్రూత్ సోషల్' వేదికగా ప్రకటించారు.అమెరికా సైన్యం వెనిజులాపై విజయవంతంగా భారీ దాడులు నిర్వహించింది. వెనిజులా నియంత నికోలస్ మదురో, అతని భార్యను మా దళాలు పట్టుకున్నాయి. వారిని ప్రస్తుతం వెనిజులా నుంచి తరలించడం జరిగింది" అని ట్రంప్ పేర్కొన్నారు.

# 'కాంగ్రెస్ మా సహజ మిత్రుడు"..

## హస్తం పార్టీతో యాక్టర్ విజయ్ పొత్తు.?



మన సాక్షి గొంతుక డెస్క్ టీవీకే ఎవరితో పొత్తు పెట్టుకుంటుందన్న అంశంపై జరుగుతున్న ఊహాగానాల మధ్య ఫెలిక్స్ మీడియాతో మాట్లాడుతూ, కాంగ్రెస్ మరియు టీవీకే సహజ మిత్రపక్షాలుగా పేర్కొన్నారు. లౌకికవాదం, మతతత్వానికి వ్యతిరేకంగా ఇరు పార్టీల వైఖరి ఒకే దిశలో ఉందని తెలిపారు. ఈ కారణంగా కాంగ్రెస్‌తో కలిసి పనిచేసే అవకాశం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. అలాగే కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ, టీవీకే అధినేత విజయ్ మధ్య స్నేహపూర్వక సంబంధాలు ఉన్నాయని వెల్లడించారు.అయితే, పొత్తు అంశం అంత సులభం కాదని, ఏదైనా ఒప్పందానికి రావాలంటే ముందుగా కొన్ని సమస్యలను పరిష్కరించుకోవాల్సి ఉంటుందని ఫెలిక్స్ స్పష్టం చేశారు.



# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

మన సాక్షి గొంతుక/మద్దూరు మండలంసిద్దిపేట జిల్లా మద్దూరు మండలం నర్సాయపల్లి గ్రామానికి చెందిన గర్నపల్లి లింగయ్య అనే వ్యక్తి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఈరోజు ఉదయం మరణించడం జరిగింది... విషయం తెలుసుకున్న నర్సాయపల్లి గ్రామ సర్పంచ్ మద్దూరు మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షులు శనిగరం సత్యనారాయణ 10 వేయిల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఆ కుటుంబానికి అందించారు.ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ దొప్ప కిషన్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మంతెన బాల్ రెడ్డి, శనిగరం కనుకయ్య, యాదగిరి, బాల్ రాజు, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.




# అసెంబ్లీ ముట్టడికి తెలంగాణ రాష్ట్ర ఆటో యూనియన్ పిలుపు...

## పలువురి ముందస్తు అరెస్ట్

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ జనవరి 3 హైదరాబాద్ మహిళలకు ఉచిత బస్సు కల్పించడంతో తమ కుటుంబాలను పోషించలేక ఫైనాన్స్ కట్టలేక నానా ఇబ్బందులు పడుతూ జీవనం గడుపుతున్న తెలంగాణ రాష్ట్ర ఆటో యూనియన్ జేఏసీ ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి శనివారం పిలుపునిచ్చారు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా పోలీసులు ఆటో డ్రైవర్లను యూనియన్ సభ్యులను ముందస్తు అరెస్టులు చేశారు. నీరుకుళ్ళ శ్రీ చెన్నకేశవ ఆటో యూనియన్ నాయకులు సిలువేరు శీను ఉడుత తిరుపతి ఆర్షం బిక్షపతి ఆర్షం లక్ష్మీనారాయణ కోడెపాక రాజు సిరిమిల్ల రాజేందర్ బండి శ్రీనివాస్ నర్రా రాజు అర్షం వినయ్ కుమార్ పలువురిని ఆత్మకూరు పోలీసులు ముందస్తు అరెస్టు చేసినట్లు తెలిపారు.



# ఘనంగా సావిత్రిభాయి పూలే జయంతి

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ జనవరి 3 హైదరాబాద్ భారత దేశంలోని తొలి మహాళా ఉపాధ్యాయురాలు సావిత్రిభాయి పూలే జయంతిని శనివారం బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందరరేగా స్థానిక చౌరస్తా వద్ద సావిత్రిభాయి పూలే చిత్రపటాన్ని పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయనాయుడు, బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ ఐక్యవేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి రాపోలు నవీన్, ఏఐవైఎఫ్ జిల్లా అద్యక్షుడు చిలకరాజు శ్రీను, మత్స్య సోసైటీ చైర్మన్ పేరబోయిన వీరయ్య, బొడ్డుపల్లి సుందరయ్య, మర్రి నాగేశ్వరరావు, ఇంజమూరి మల్లయ్య, జింకల బాస్కర్, బండి శ్రీనివాస్ ఎడవల్లి అరుణ్ శ్రీకాంత్, పున్నయ్య, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# గోదావరిఖని నుండి కొండగట్టుకు భారీగా తరలి వెళ్లిన ఏ. పి. డిప్యూటీ సి. ఏం. పవన్ కళ్యాణ్ అభిమానులు ...



తెలంగాణ కరీంనగర్ :ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ శనివారం ఉదయం ఉమ్మడి కరీంనగర్ జిల్లా తెలంగాణ రాష్ట్రం లోని ప్రసిద్ధి చెందిన కొండగట్టు శ్రీ అభయాంజనేయ హనుమాన్ మందిరన్ని సందర్శించుకొని ప్రత్యేక పూజలు చేసారు. రాజకీయాలలో కి రాక ముందు నుండే పవన్ కళ్యాణ్ కొండగట్టు ఆంజనేయుని మహా భక్తునిగా ఆంజనేయుని మాలధారణ చేసుకొని హనుమాన్ మహా శక్తిని దేశ వ్యాప్తంగా పరోక్షంగా ప్రచారం చేసిన హనుమాన్ భక్తులు. ఆ తరువాత ఆయన జీవితంలో అనేక అదుతేలు జరగడం తో కొండగట్టు ఆంజనేయున్ని ఇలా వెలుపుగా ఆరాధిస్తున్నారు. సనాతన ధర్మ ప్రచారానికి తన దైన సేవలను అందిస్తున్న నేపథ్యంలో ఇటీవల టి. టి. డి. ద్వారా కొండగట్టు ఆంజనేయుని మహా మందిరం అభివృద్ధికి తన వంతు సహాయం గా రాష్ట్ర బేధం లేకుండా 35.29 నిధులను మంజూరు చేయించిన విషయం తెలిసినదే.జనవరి 3 శనివారం నాడు ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సి. ఏం కొణిదెల. పవన్ కళ్యాణ్ హాజరై 90 గదుల సత్రం కు భూమి పూజ చేసారు. నిధులు మంజూరు శిలాపలకం ఆయన చేతులతో ఆవిష్కరించారు.ఆ కార్యక్రమం కు గోదావరిఖని నుండి భారీగా ఆయన అభిమానులు తరలి వెళ్లారు. అభిమాన సంఘాలు, నాయకులు, అధికారులు, పత్రిక ప్రతినిధులు, ఆధ్యాత్మిక వేత్తలు సామాజిక సేవకులు పాల్గొన్నారు

# హనునామస్మరణతో మారుమోగిన కొండగట్టు



మనసాక్షి /మల్యాల,ఎన్, శ్రీనివాస్జగిత్యాల జిల్లా మల్యాల మండలం ముత్యంపేట- కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం చుట్టూ ప్రతి పౌర?మి రోజున నిర్వహించే ఒక ఆధ్యాత్మిక యాత్ర. ఈ ప్రదక్షిణను చిలుకూరు బాలాజీ అర్చకుల ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ప్రతి పౌర?మి రోజు వందలాది మంది భక్తులు పాల్గొంటారు. ఈ ప్రదక్షిణలో పాల్గొంటే శ్రీ ఆంజనేయస్వామి ఆశీస్సులు లభిస్తాయని, సకల సౌభాగ్యాలు, ఆయురారోగ్యాలు, స్వామివారి ఆశీస్సులు పొందుతారని అర్చకులు సురేష్ ఆత్మారాం అన్నారు.

# శంకర్పల్లి లిటిల్ స్టార్స్ హై స్కూల్ లో ఘనంగా సావిత్రి భాయి పూలే జయంతి వేడుకలు



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి):శంకర్పల్లి మున్సిపల్ పరిధిలోని లిటిల్ స్టార్స్ హై స్కూల్ లో శనివారం సావిత్రి భాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. పాఠశాల కరెస్పాండంట్ సంజిత్ కుమార్ సావిత్రి భాయి పూలే చిత్రపటానికి ఉపాధ్యాయులతో కలిసి పూలమాల వేసి నివాళులు అర్పిచించారు. అనంతరం కరస్పాండెంట్ మాట్లాడుతూ భారతదేశంలోనే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు. తొమ్మిదేళ్ల వితంతువులకు వివాహాలు చేసేవారు. వారి కాళ్లమీద వారు నిలబడేలా చేసేవారు. అట్టడుగు వర్గాలకు చెందిన స్త్రీలు చదువుకొనేందుకు ఆమె స్కూల్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ స్వర?లత పాల్గొన్నారు.

# మూడు కార్పొరేషన్లకు ముగ్గురు కమిషనర్లు...



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ జనవరి 3 హైదరాబాద్ మహానగరాన్ని మూడు కార్పొరేషన్లుగా విభజించిన తర్వాత వాటికి కొత్తగా ముగ్గురు కమిషనర్లు నియమితులవుతారని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కర?న్ తెలిపారు. ఆ ముగ్గురు కమిషనర్లపై మరో ఉన్నతాధికారి ఉండబోరని ఆయన స్పష్టం చేశారు. ఈ అధికారులు ఎవరికి వారే నిర?యాలు తీసుకునే స్వేఛ్ఛాప్రభుత్వం కల్పిస్తుందని ఆయన వివరించారు. గ్రేటర్ ఎన్నికలు పాలకమండలి ముగిసిన తర్వాతనే ఉంటాయని ఆయన అసెంబ్లీ లాబీలో పేర్కొన్నారు.




# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జునసాగర్ నియోజకవర్గం అనుముల మండలం,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చలమారెడ్డి గూడెం నందు ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు లిల్లీ తెరిసా ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు లిల్లీథెరిస్సా మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే స్త్రీ విద్యకు అధిక ప్రాధాన్యతని ఇచ్చారని అనేక అవమానాలు ఎదుర్కొని స్త్రీ విద్య వ్యాప్తి కోసం మరియు సమాజ శ్రేయస్సు కోసం పాటుపడ్డారని, దూరప్రాంత విద్యార్థుల సౌకర్యార్థం అప్పుడు వారు ఒక వసతి గృహాన్ని కూడా ఏర్పాటు చేశారని సమాజంలో స్త్రీ శక్తిని బలోపేతం చేయడంలో సావిత్రిబాయి పూలే త్యాగం మరువలేనిదని నేటి సమాజంలో అందరూ కూడా వారిని ఆదర్శంగా తీసుకుని విద్యా వ్యాప్తి కొరకై సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు రేణుక, వెంకటరెడ్డి, షరీఫ్, శ్రీనివాస్ జ్యోతి, శ్యామలాదేవి పాల్గొన్నారు.

## జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు -బిటిఏ



మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి నల్గొండ జిల్లా భారతదేశ మొట్టమొదటి ఉపాధ్యాయునిమహిళా విద్య విదాత,సంఘసంస్కర్త, సాంఘిక ఉద్యమ స్ఫూర్తి ప్రదాత స్త్రీల విముక్తి ఉద్యమ నిర్మాత గొప్ప దార్శనికురాలు, తన జీవితాన్ని మహిళల చదువు కోసం త్యాగం చేసిన మహాత్యాగమూర్తిస్త్రీచదువుపట్లఅప్పటిభారతదేశంలోఉన్నఆంక్షలు,మూఢ విశ్వాసాలు,మూఢనమ్మకాలు, హెచ్చుతగ్గులు, కులవైశ్యమ్యాలు, పురుషాధిపత్యం వంటి వాటికి తట్టుకొని నిలబడి, ఎదిరించిన విప్లవ మూర్తి భర్త, సంఘసంస్కర్త, జ్యోతిరావు పూలే మార్గదర్శకత్వంలో చదువుకొనిఅనేక వందల పాఠశాలను స్థాపించి, భారతదేశంలో మహిళా విద్యకు పునాది వేసిన గొప్ప యోధురాలు,సావిత్రిబాయి పూలే జన్మదినం సందర్భంగా వారి బాటలో నడుస్తున్న ఉపాధ్యాయిని,ఉపాద్యాయుల అందరికీ సావిత్రిబాయి పూలే,జ్యోతి రావు పూలే చేసిన త్యాగాలను మీ మదిలో ఉంచుకోవాల్సిందిగా కోరుకుంటూ,ఆ మహనీయురాలి జయంతి సందర్భంగా బి టి ఏ రాష్ట్ర శాఖ పక్షాన అందరికీ లిజాతీయ మహిళా దినోత్సవ శు భాకాంక్షలు జై భీమ్ లతో.రాష్ట్ర అద్యక్ష, ప్రధానకార్యదర్శులుభూపతి రామారావు, చిట్టేటి రమేష్

# సిపిఎం ఆధ్వర్యంలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి లింగారెడ్డి నాగార్జున సాగర్ నియోజకవర్గం నిడమానూరు మండలం, ఘనంగా సావిత్రిబాయి పూలే 195 వ జయంతిని సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం నిడమానూరు లో ఘనంగా నిర్వహించారు. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం సిపిఎం జిల్లా కమిటీ సభ్యులకు కొండేటి శ్రీను సిపిఎం మండల కార్యదర్శి కందుకూరి కోటేష్ మాట్లాడుతూ.. కుల వివక్ష, మనువాదం బలంగా ఆచరణలో ఉన్న కాలంలో అణగారిన వర్గాలకు అక్షరాలు దిద్దించి సామాజిక ఉద్యమాలకు కేంద్ర బిందువుగా మారారని, భర్త జ్యోతిరావు పూలే ద్వారా చదువు నేర్చుకొని,పేదలకు, అన్నగారిన వర్గాల ప్రజలకు నేర్పించిందని వారన్నారు. బ్రాహ్మణ సమాజం నాడు శూద్రులను అంటరాని వారిగా ఊరికి దూరంగా బానిసలు గా చూస్తున్న కాలంలో వారిని ఎదిరించి, నీకు అవమానాలు ఇబ్బందులను ఎదుర్కొని పేదల పక్షాన అనగానే వర్గాల పక్షాన వారి హక్కుల కోసం నిలబడి అనేక సామాజిక ఉద్యమాలను నిర్వహించి గొప్ప సంఘసంస్కర్తలుగా జ్యోతిరావు పూలే, సాత్రిబాయి పూలేలు,, నిలిచారని వారన్నారు. మహిళలు చదువుకు దూరంగా ఉండాలని, బ్రాహ్మణ సమాజం కుట్రలను తిప్పి కొట్టి సమాజంలో అసమానతలు తొలగిపోవాలని, మహిళలు ఆత్మగౌరవంతో బతకాలని, కులవ్యక్షకు వ్యతిరేకంగా అనేక సాంఘిక సామాజిక పోరాటాలు నిర్వహించి గొప్ప సంఘ సంస్కర్తలుగా మిగిలిపోయారని వారన్నారు. నేటికీ సమాజంలో అసమానతలు ఉన్నాయని కుల వివక్ష దాని రూపాలను మార్చుకొని ఉన్నదని అంటరానితనం కులవిక్షకు వ్యతిరేకంగా అనేక సామాజిక పోరాటాలు ఈ మధ్యకాలంలో జరిగాయని భవిష్యత్తులో వాటిపట్ల నేటి యువత అప్రమత్తంగా ఉండి తమ సమాజం కోసం పులి కలుగన్న ఆశయాలకు అంతా సమిష్టిగా పోరాటాలు నిర్వహించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కోమాండ్ల గురువయ్య, విింజమూరు శివ, వెంపటి మహేష్, కుంచం శేఖర్, ముత్యాల కేశవులు, నడ్డి నాగరాజు, వెంకటమ్మ, ఇంజమూరి పుల్లయ్య, ఒ౨ి అక్బర్, ఎడవల్లి లక్ష్మణ్, మైసయ్య తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రి భాయి పూలే జీవితం ఆదర్శనీయం అమీర్ అలి ఫౌండేషన్

మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జునసాగర్ నియోజకవర్గం అనుముల మండలం న్యూస్: హాలియా మరియు మదరిగూడెం లోని స్థానిక ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను అమీర్ అలీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే ఆశయాలను స్మరిస్తూ, విద్యా రంగంలో విశేష కృషి చేస్తున్న స్థానిక ప్రభుత్వ పాఠశాల మహిళా ఉపాధ్యాయులను ఈ సందరరేగా ఫౌండేషన్ సభ్యులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మధారిగూడేం గ్రామ పంచాయతీ కార్యదర్శి ఘణపురం నిరంజన్ మాట్లాడుతూ సమాజంలో అక్షరాస్యత పెంపొందించడంలో మహిళా ఉపాధ్యాయుల పాత్ర వెలకట్టలేనిదని, సావిత్రిబాయి పూలే చూపిన బాటలో నడుస్తూ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దాలని కోరారు.సన్మానం పొందిన ఉపాధ్యాయులు ఫౌండేషన్ చేస్తున్న సామాజిక సేవలను అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. అమీర్ అలి ఫౌండేషన్ సభ్యులు అన్వర్ మాట్లాడుతూ జనవరి 3, 1831న మహారాష్ట్రలోని నైగావ్‌లో జన్మించారు. తన భర్త జ్యోతిరావు పూలే సహకారంతో 1848లో పూణేలో బాలికల కోసం మొదటి పాఠశాలను ప్రారంభించారు.స్త్రీ విద్య: మహిళలు, దళితులు మరియు అణగారిన వర్గాల విద్య కోసం ఆమె అహర్నిశలు కృషి చేశారు. అప్పట్లో మహిళలు చదువుకోవడాన్ని వ్యతిరేకించిన వారు ఆమెపై బురద, పేడ విసిరినా వెరవక తన ప్రయాణాన్ని కొనసాగించారు. అన్నారు ప్రధానోపాధ్యాయులు వీరాసింగ్ మాట్లాడుతూబాల్య వివాహాలకు వ్యతిరేకంగా, సతీసహగమన నిర్మూలనకు మరియు వితంతువుల హక్కుల కోసం ఆమె పోరాడారు.మహిళలు అన్నిరంగాల్లో రాణించాలని సావిత్రి భాయి పూలే జీవితాన్ని ఆదర్శం గా తీసుకోవాలన్నారు ఈ కార్యక్రమం లో అమీర్ అలి ఫౌండేషన్ చైర్మన్ అమీర్ అలి అన్వర్ నాగరాజు షకీల్ ఉర్దూ ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మొమిన్ జబిన్ నాజీయా తబుస్సుమ్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల మా దారి గూడెం ప్రధానోపాధ్యాయులు యస్. వీరా సింగ్ టి.విమల మరియు అంగన్వాడి టీచర్ నాగలక్ష్మి గ్రామపంచాయతీ సెక్రటరీ నిరంజన్ ఆశా వర్కర్లు మరియు కుందారపు నాగరాజు మదారి గూడెం గ్రామపంచాయతీ బృందం తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# మహిళలు విద్య,రాజకీయ, సామాజిక రంగాల్లో రాణించాలి : మాజీ సర్పంచ్ వాసరి రవి



మన సాక్షి గొంతుక రాయికల్ ప్రతినిధి : రమాపతి రావు జగిత్యాల జిల్లా రాయికల్ మండలం రామాజీపేట గ్రామంలో సావిత్రిభాయి పూలే జయంతి సందర్భంగా స్త్రీ విద్యా, సామాజిక సమానత్వం, మహిళా సాధికారిత , సమాజంలో అన్యాయాలను ఎదిరిస్తూ ప్రజాస్వామ్యంలో మహిళలు కూడా ముందుండాలని ఆమె ఆశయాలకి అనుగుణంగా ఆమె జయంతి రోజుమహిళలకు ఘన సత్కారం.మహిళలు విద్య, రాజకీయ సామాజిక సేవా రంగాల్లో రాణించాలని రామాజిపేట మాజీ సర్పంచ్, రాయికల్ ప్రెస్ క్లబ్ జేఏసీ అధ్యక్షులు వాసరి రవి అన్నారు రామాజిపేట గ్రామ రామాలయ కళ్యాణ మండపం లో మాజీ సర్పంచ్ వాసరి రవి ఆధ్వర్యంలో గ్రామం లో నూతనంగా ఎన్నికైన మహిళ వార్డు సభ్యులను,ఐకేపీ మహిళ సంఘ ప్రతినిధులను,సి.ఎ లను,ఎ.ఎన్.ఎమ్,ఆశ కార్యకర్తలను ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు గ్రామ స్థాయిలో ప్రజలకు విశిష్ట సేవలు అందించడం శుభపరిణామం అని,ప్రతి ఒక్క మహిళ తమ పిల్లలను విద్య,సామాజిక,ఆర్థిక, రాజకీయ రంగాల్లో రాణించే విధంగా తీర్చి దిద్దాలని,సావిత్రి బాయి పూలే,ఝన్సీ రాణి లాంటి స్త్రీ మూర్తులను ఆదర్శ వంతంగా తీసుకోవాలని అన్నారు. మహిళలకు సమాజంలో గౌరవం దక్కినప్పుడే గ్రామాలు అభవృద్ధి పథంలో నడుస్తాయని అన్నారు. అనంతరం మహిళా ప్రతినిధులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమం లో సర్పంచ్ మోహన్, ఉప సర్పంచ్ ఇద్దం సుధీర్ రెడ్డి,వార్డు సభ్యులు ఇద్దం మమత తిరుపతి రెడ్డి,మర్రి కళ్యాణి తిరుపతి యాదవ్,జల, ఎ.ఎన్.ఏం జలజ, ఆశ కార్యకర్తలు నాగిరెడ్డి లత, సూర మమత,పడిగెలా లావణ్య,రామాలయ కమిటీ చైర్మన్ కోల రాజు, గ్రామ నాయకులు దుగ్యాల లక్ష్మీపతి రావు,బేతి వంశీ రెడ్డి, ఇద్దం గంగారెడ్డి,విజయ్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## విశ్వశాంతి పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

మన సాక్షి రాయికల్ ప్రతినిధి/ రమాపతి రావు జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని విశ్వశాంతి పాఠశాలలో జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవలి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. పాఠశాల ప్రిన్సిపల్ మచ్చ గంగాధర్ మాట్లాడుతూ ఈరోజు మనం భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘ సంస్కర్త, విద్యా ప్రదాత అయిన లిసావిత్రిబాయి పూలే జయంతిని జరుపుకుంటున్నాము. ఆమెకు నా హృదయపూర్వక నివాళులు.“ ఆమె భారతదేశపు మొదటి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘ సంస్కర్త, కవయిత్రి అని, బాలికలు, అణగారిన వర్గాల విద్య కోసం ఆమె చేసిన పోరాటాన్ని ముఖ్యంగా ప్రస్తావించాలి. స్త్రీ విద్య, సామాజిక సమానత్వం ఆమె ముఖ్య సిద్ధాంతాలని, సమాజంలోని దురాచారాలను ధైర్యంగా ఎదుర్కొని, మహిళా సాధికారతకు పునాది వేసిన గొప్ప నాయకురాలని వివరిస్తూ, ఆమె ఆశయాలను కొనసాగించాలని పిలుపునివ్వాలి.ఆమె చూపిన మార్గంలో నడుద్దాం, ప్రతి ఒక్క ఆడపిల్ల చదువుకునేలా చూద్దాం. సమసమాజ నిర్మాణంలో క్రియాశీలకంగా పాల్గొందాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు మచ్చ లలిత ,విద్యాన్వేష్ ఉపాధ్యాయులు మహేష్, రంజిత్ ,అప్సర్, వెంకటేష్, రజిత, సంజన, మంజుల,శ్రీజ ,స్రవంతి, సౌజన్య, కవిత ,సాయి హర్ష, నిహారిక ,అనూష, మమత తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:నల్గొండ జిల్లా గుర్రంపోడు మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 195వ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ప్రగతిశీల తల్లిదండ్రుల సంఘం జిల్లా అధ్యక్షులు ఆకులపల్లి శ్రీనయ్య మరియు జిల్లా కార్యనిర్వాహక సభ్యులు రేపాక నాగయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా విచ్చేసిన గ్రామ సర్పంచ్ జాల యాదయ్య, ఉపసర్పంచ్ మేకల కోటిరెడ్డి మాట్లాడుతూ.. అణగారిన వర్గాల విద్య కోసం, మహిళా చైతన్యం కోసం సావిత్రిబాయి పూలే చేసిన సేవలు వెలకట్టలేనివని కొనియాడారు. విద్యార్థులు ఆమెను ఆదర్శంగా తీసుకుని చదువులో రాణించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు కూనూరు సైదిరెడ్డి, దేవాలయ చైర్మన్ జాల పేద సత్తయ్య, వెంకటయ్య, కస్తూర్బా పాఠశాల ప్రత్యేక అధికారిణి (ఎస్.ఓ) విజయశ్రీ, పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సిద్దేశ్వర స్వామి హుండీ లెక్కింపు



మనసాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ సిద్దేశ్వర స్వామి దేవస్థానం నందు హుండీ లెక్కింపు జరిపారు హుండీలో రూపాయలు 3,96,730. మూడు లక్షల తొంబై ఆరు వేల ఏడు వందల ముప్పై రూపాయలు వచ్చాయి, ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో వంశి,ఇన్స్పెక్టర్ నల్గొండ నిఖిల్ ,ప్రధాన అర్చకులు ఓం నమశ్శివాయ ,చైర్మన్ మల్లారెడ్డి, ధర్మకర్తలు నిమ్మ కరుణాకర్ రెడ్డి, రామకృష్ణ, శివ రాములు, రాజయ్య, వెంకటయ్య మరియు గ్రామ సర్పంచ్, నీల కవిత, మురళి, మరియు గ్రామ కార్యదర్శి రూపఅర్చక మరియు సిబ్బంది మరియు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కొండగట్టులో వీస్తున్న అభివృద్ధి పవనాలు..

## టీటీడీ 35 కోట్ల నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలు

### వాయుపుత్ర సదన్ ధర్మశాలకు శంకుస్థాపన చేసిన పవన్ కళ్యాణ్







**మన సాక్షి/మల్యాల ప్రతినిధి, ఎన్, శ్రీనివాస్**తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయాన్ని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ శనివారం దర్శించుకొన్నారు.ఈ సందర్భంగా ఆలయ పరిసరాల్లో చేపట్టనున్న కీలక అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన శంకుస్థాపన చేశారు.

ఆలయానికి ప్రతి ఏడాది లక్షలాది మంది భక్తులు, ముఖ్యంగా అంజన్న మాలధారులు వస్తుంటారు. ఈ నేపథ్యంలో భక్తుల సౌకర్యార్థం తిరుమల తిరుపతి దేవస్థానాల (ఋణ) నిధులతో రూ.35.19 కోట్ల వ్యయంతో భారీ స్థాయిలో మౌలిక సదుపాయాలు నిర్మించనున్నారు. అందులో ప్రధానంగా దీక్ష విరమణ మండపం మరియు భక్తుల సత్రం నిర్మాణానికి పవన్ కళ్యాణ్ శంకుస్థాపన చేసారు.ప్రతిపాదిత దీక్ష విరమణ మండపం ఒకేసారి సుమారు 2,000 మంది భక్తులు దీక్ష విరమణ చేసేలా విశాలంగా నిర్మించనున్నారు. ఆధునిక సదుపాయాలతో పాటు, భక్తులకు అనుకూలంగా డిజైన్ చేసినట్లు ఆలయ అధికారులు తెలిపారు. అంజన్న స్వామి భక్తులకు కొండగట్టులో దీక్ష విరమణ ప్రక్రియ మరింత సులభంగా మారనుంది.అదేవిధంగా నిర్మించనున్న సత్రంలో మొత్తం 96 విశ్రాంతి గదులు ఏర్పాటు చేయనున్నారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు సౌకర్యవంతంగా విశ్రాంతి తీసుకునేలా ఈ గదులను అభివృద్ధి చేయనున్నారు. తాగునీరు, పారిశుధ్యం, భద్రత వంటి మౌలిక వసతులను కూడా సత్రంలో కల్పించనున్నారు.పవన్ కళ్యాణ్ కొండగట్టు దర్శనం రాజకీయంగా కాకుండా పూర్తిగా ఆధ్యాత్మిక నేపథ్యంలో జరగనుందని జనసేన వర్గాలు స్పష్టం చేశారు. భక్తుల సౌకర్యాలే లక్ష్యంగా చేపట్టిన ఈ అభివృద్ధి పనులు కొండగట్టు ఆలయానికి మరింత ప్రాధాన్యత తీసుకువస్తాయని ఆలయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మంత్రి అల్లూరి లక్ష్మణ్, చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం, జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, ఎస్పి అశోక్ కుమార్,ఏపీ శాసన మండలి విప్ పిడుగు హరిప్రసాద్, టీటీడీ బోర్డు మెంబర్లు బి.ఆనందసాయి, బి.మహేందర్ రెడ్డి, టీటీడీ ఎల్.ఎ.సీ. చైర్మన్ ఎన్ శంకర్ గౌడ్, ఏపీ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కళ్యాణం శివ శ్రీనివాస్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాజా గౌడ్ , జిల్లా అధికారులు, ఆలయ ఈ.వో, ఇతర అధికారులు, ఆలయ సిబ్బంది, పోలీసు సిబ్బంది మరియు ముత్యంపేట గ్రామ సర్పంచ్ దారం ఆదిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు..

అకాల మరణం చెందిన వేముల కొండలు

# కుటుంబానికి ట్రాక్టర్ యూనియన్ అండ



**మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:**నల్గొండ జిల్లా గుర్రంపోడు మండల పరిధిలోని కోయిగురోని బావి గ్రామపంచాయతీ వెంకటాపురం గ్రామంలో మానవత్వం పరిమళించింది. ఇటీవల అనారోగ్యంతో అకాల మరణం చెందిన వేముల కొండలు కుటుంబాన్ని ఆదుకునేందుకు స్థానిక ట్రాక్టర్ యూనియన్ సభ్యులు ముందుకొచ్చారు.కుటుంబ పెద్దను కోల్పోయి ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కొండలు కుటుంబాన్ని ఆదుకోవాలనే సంకల్పంతో, యూనియన్ సభ్యులందరూ కలిసి రూ. 46,000 నగదును సేకరించారు. శనివారం రోజున మృతుడి స్వగృహానికి వెళ్లి, బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చి సేకరించిన ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మృతుడు కొండలుకు భార్య, కూతురు మరియు కుమారుడు ఉన్నారు.దిక్కుతోచని స్థితిలో ఉన్న తమను ఆదుకున్న ట్రాక్టర్ యూనియన్ సభ్యులకు కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమవుతూ కృతజ్ఞతలు తెలిపారు. ఆపదలో ఉన్న తోటి వ్యక్తి కుటుంబాన్ని ఆదుకోవడానికి ముందుకు వచ్చిన ట్రాక్టర్ యూనియన్ సభ్యుల ఉదారతను గ్రామస్తులు మరియు మండల ప్రజలు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# నాకు పునర్జన్మనిచ్చింది కొండగట్టు అంజన్న:





**మన సాక్షి జగిత్యాల** ఏపీ ఉప ముఖ్యమంత్రి జనసేన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు పవన్ కళ్యాణ్ జగిత్యాల జిల్లా కొండగట్టు ఆంజనేయ స్వామిని శనివారం ఉదయం దర్శించుకున్నారు ఈ సందర్భంగా ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.రూ. 35.19 కోట్ల తిరుమల తిరుపతి దేవస్థానం నిధులతో భక్తుల వసతి కోసం 96గదుల ధర్మశాల, దీక్ష విరమణ మండప నిర్మాణానికి పవన్ కళ్యాణ్ భూమి పూజ చేశారు. పవన్ కళ్యాణ్ తోపాటు టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, తెలంగాణ మంత్రి ఆడ్లూరి లక్ష్మణ్ కుమార్ తదితరులు ఉన్నారు.ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ కొండగట్టు అంజన్న అంటే నాకు సెంటిమెంట్. అంజన్న ఆశీస్సులతోనే ప్రమాదం నుంచి బయటపడ్డ కొండగట్టు నాకు పునర్జన్మనిచ్చింది. గతంలో జరిగిన విద్యుత్ ప్రమాదం నుంచి నేను ఎలా బయటపడ్డానో ఇప్పటికీ ఆశ్చర్యం కలిగిస్తోంది. కొండగట్టు అభివృద్ధికి నా వంతు సాయం చేస్తానని పవన్ అన్నారు.గతంలో దర్శనానికి వచ్చిన ప్పుడు దీక్ష విరమణకు మండపం, సత్రం కావాలని కోరారు. తిరుమల తిరుపతి దేవస్థానం సభ్యులు, తెలంగాణ నాయకులు అందరి సమష్టి కృషితోనే ఇది సాధ్యమైంది. అంజన్న ఆశీస్సులతో ఆలయాన్ని మరింత అభివృద్ధి చేస్తామని పవన్ అన్నారు.గిరి ప్రదక్షిణ అంశాన్ని నా దృష్టికి తెచ్చారు కొండగట్టు గిరి ప్రదక్షిణకు సహాయం చేస్తామని పవన్ చెప్పారు. ఈ సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పవన్ కళ్యాణ్ కృతజతలు తెలిపారు. రేవంత్ రెడ్డి పూర్తిగా సహకరిస్తున్నారని, ఆంజన్న ఆశీస్సులు ఆయనకు ఉండాలని పవన్ పేర్కొన్నారు.

# భారత దేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే







**మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్**బోనకల్ మండల కేంద్రం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపల్ లింగమలేని నళిని శ్రీ అధ్యక్షతన నిర్వహించిన సావిత్రిబాయి పూలే 195 వ జయంతిని పూలమాలలతో ఘనంగా నిర్వహించటం జరిగింది.ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ శ్రీమతి నళిని శ్రీ మరియు తోటి మహిళ అధ్యాపకులను పబ్బి లక్ష్మీకాంతం,దొడ్డ పద్మావతి,తగరం యశోద మరియు బుజ్జమ గారులను ఘనంగా శాలువాలతో సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అంతోటి తిరుపతిరావు,గ్రంథపాలకులు అనుముల మోహన్ అధ్యాపకులు జిడ్డు జొనాతాన్ బాబు,అలానే రాజేంద్రకుమార్,ఉన్నం రామకృష్ణ,మొగలి రమేష్, సారా రాజేంద్ర,గుండా ప్రియ, ఆళ్లగడప మురళీకృష్ణ, జస్వంత్,అరుణ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# మహేశ్వరం మండల్ ఎస్సీ సెల్ సెక్రెటరీగా బొల్లెపాక జంగయ్య నియామకం



**( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 03:)**రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండల కేంద్రంలోని గట్టుపల్లి గ్రామానికి చెందిన బొల్లెపాక జంగయ్యని మహేశ్వరం మండల్ ఎస్సీ సెల్ సెక్రెటరీగా.. మహేశ్వరం నియోజకవర్గం ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా నియామక పత్రం అందజేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో.. మహేశ్వరం నియోజకవర్గం ఎస్సీ సెల్ చైర్మన్ కార్యగరి శ్రీధర్, మహేశ్వరం నియోజకవర్గం ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ వత్తుల నారాయణ ప్రధాన కార్యదర్శి కాప్పటి ఆంజనేయులు తుక్కుగూడ మున్సిపాలిటీ ఎస్సీ సెల్ చైర్మన్ కప్పల రాజు సరూర్నగర్ డివిజన్ ఎస్సీ సెల్ చైర్మన్ సంతోష్, బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శి బుర్ర రమేష్ మరియు తదితరులు ఈ యొక్క కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది

# బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షునిగా సంగెం రాజు



**మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:** బీసీ సంక్షేమ సంఘంఇబ్రహీంపట్నం నియోజకవర్గ అధ్యక్షునిగా యాచారం పరిధిలోని నానక్ నగర్ గ్రామానికి చెందిన సంగెం రాజు నియమితులయ్యారు.శనివారం ఈ మేరకు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు పార్లమెంటు సభ్యుడు ఆర్ కృష్ణయ్య ఆదేశాల మేరకు జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్ కుమార్ సంగెం రాజును ప్రకటించి ఆర్ .కృష్ణయ్య ఆధ్వర్యంలో నియామక పత్రాన్ని అందజేశారు. .ఈ కార్యక్రమంలో నానక్ నగర్ సర్పంచ్ సంగెం చైతన్య, ప్రవీణ్ అభిలాష్, సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నీరుకుళ్ళలో ఘనంగా సావిత్రి బాయి పూలే 195 వ జయంతి ఉత్సవం...



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ జనవరి 3 హైదరాబాద్ నీరుకుళ్ళ గ్రామంలో పూలే దంపతుల విగ్రహాల ఆవిష్కరణ కమిటీ అధ్యక్షులు పిట్టల రాజమౌళి అధ్యక్షతన శనివారం సావిత్రిబాయి పూలే 195 వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సోషల్ సైంటిస్ట్ మేడ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా గ్రామ పాలక మండలి మరియు మహిళలతో స్త్రీలను గౌరవించుకుందాం, స్త్రీలను కాపాడుకుందాం, స్త్రీలను చదివించుకుందాం అని ప్రతిజ్ఞ చేయించి, ఈ దేశపు మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని ప్రతీ ఒక్కరు వారి మార్గంలో నడవాలి అంటే అందరూ చదువుకోవాలి అని అప్పుడే స్త్రీల పరిస్థితులు మెరుగుపడుతాయని అయన పిలుపునిచ్చారు. అందరికి సమాన అవకాశాలు కలిగినప్పుడే సావిత్రిబాయి కలలు కన్న సమాజం సాకారం అవుతుందని మేడ ప్రవీణ్ పేర్కొన్నారు. నీరుకుళ్ళ గ్రామ సర్పంచ్ తడక నీరజ శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ రోజు మేము చదువుకొని ఈ పదవులు చేపట్టినము అంటే కేవలం సావిత్రిబాయి వల్లనే అని ఆమె అన్నారు, పెంచికలపేట సర్పంచి మందపెల్లి మరియా ప్రసాద్ మాట్లాడుతూ మనకు చదువు నేర్పిన గురువును ఎలా మరచిబోమో మన చదువుల తల్లిని కూడా మరవకూడదని అని ఆమె అన్నారు. కేశవాపురం సర్పంచ్ రమ రమేష్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే జయంతిలో పాల్గొనడం మాకు గర్వకారణంగా ఉన్నదని చెప్పారు. జిల్లా ప్రజాపరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిర్మలా రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం సావిత్రిబాయి పూలే జయంతి రోజును మహిళ ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించడం ఆనందంగా ఉన్నదని పేర్కొన్నారు. ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్ రావు మాట్లాడుతూ ఈ వ్యవస్థ కోసం వారు పిల్లలను కనకుండా వితంతు కుమారున్ని దత్తత తీసుకొని మహిళల కోసం తొలి పాఠశాల నెలకొల్పారు అని చెప్పారు. ఈ సందర్భంగా మహిళలు మరియు విద్యార్థుల చేత కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నీరుకుళ్ళ పంచాయతీ కార్యదర్శి జితేందర్ రెడ్డి, నీరుకుళ్ళ గ్రామ ఉప సర్పంచి కిన్నెర ప్రేమ్ చందు, వార్డు సభ్యులు, మాజీ సర్పంచి అర్నం బలరాం, పెంచికలపేట మాజీ ఎంపీటిసీ మందపెల్లి రవీందర్, పాఠశాల ఉపాధ్యాయులు మరియు ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షుడు నద్దునూరి రఘు, మాల మహానాడు మండల అధ్యక్షులు పసుల లక్ష్మినారాయణ, పొనుగోటి సత్యం, న్యాతని ప్రవీణ్, నీలం రాజు అర్నం కుమార్, సూరం రాధ, మహిళా సంఘాల నాయకులు, అంగన్వాడి టీచర్లు, గ్రామ నాయకులు మరియు గ్రామస్తులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..



## రంగారెడ్డి జిల్లా సోషల్ వెల్ఫేర్ డైరెక్టర్,
## జె.రామారావు.

( మన సాక్షి గొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 03:) రంగారెడ్డి జిల్లా సోషల్ వెల్ఫేర్ డైరెక్టర్ జె రామారావు, రంగారెడ్డి జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఏడి జొన్నల పద్మావతి, గార్లలను రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శనివారం నాడు మర్యాదపూర్వకంగా కలిసి శాలులతో సన్మానం చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ అలమనేటి గోపాల్, కొత్తపల్లి విక్రమ్ రెడ్డి, కమ్మరి యాదగిరి ఛారి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు



## విశ్వబ్రాహ్మణులను అన్ని విధాలుగా ఆదుకుంటాం

గోదావరిఖని పట్టణం .మన సాక్షి గొంతుక .50 సంవత్సరాల వయసు వారికి పెన్షన్ ఇవ్వాలిసీఎం రేవంత్ రెడ్డి కి వినతి పత్రం ఇచ్చిన రామగుండం శాసనసభ్యులు శ్రీ రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ రామగుండం: రాష్ట్రవ్యాప్తంగా విశ్వబ్రాహ్మణులను అన్ని విధాలుగా ఆదుకుంటామని పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు& రామగుండం శాసనసభ్యులు శ్రీ ఎం ఎస్ రాజ్ ఠాకూర్ పేర్కొన్నారు. ఈ మేరకు హైదరాబాదులో సీఎం రేవంత్ రెడ్డిని ఎమ్మెల్యే శనివారం మర్యాద పూర్వకంగా కలిసి విశ్వబ్రాహ్మణుల సమస్యల పరిష్కారం కోరుతూ వినతి పత్రం అందించారు. ప్రధానంగా విశ్వబ్రాహ్మణులకు 50 సంవత్సరాల వయసు వారికి పెన్షన్ ఇవ్వాలని కోరారు. అలాగే పుస్తె- మట్టెలు తయారీ విషయంలో కేవలం వారికే అవకాశం ఇవ్వాలన్నారు. జువెల్లరీ షాపులలో వీటిని అమ్మకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. విశ్వబ్రాహ్మణులు ప్రధానంగా సూక్ష్మ పరంగా(కంటిచూపు) పనులు నిర్వహిస్తారన్నారు. అందుకే కేవలం వీరి విషయంలో రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుని ప్రభుత్వ పరంగా ఉపాధి, భద్రతా కల్పించాలని సీఎం ను కోరారు. ఆయన వెంట పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, దానం నాగేందర్ తదితరులు ఉన్నారు.

### మండల అధికారులను సన్మానించిన కల్వకోల్ గ్రామ
## సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ



( మన సాక్షి గొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 03:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని ఉన్న అధికారులను కల్వకోలు గ్రామ సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ తన కుమారుడు బక్కని రవి మాదిగ తో కలిసి మహేశ్వరం మండల ఎమ్మార్వో ఎంపీడీవో మహేశ్వరం ఏ ఈ చక్రపాణి మరియు మండల అధికారులను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది అదేవిధంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళ్తామని తెలియజేస్తూ.. రెవెన్యూ కరెంటు సమస్యల గురించి పరిష్కారమయ్యే విధంగా సహకరించాలని అధికారులను విజ్ఞప్తి చేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో బక్కని. రాజు కొండని కుమార్ పెంజర్ల భాస్కర్ మధు తదితరులు పాల్గొన్నారు

### మధిర నుండి అనేక గ్రామాలలో సాయుధ
## పోరాటంలో పాల్గొని అమరులైన యోధుల చరిత్ర కన్న భూమి




మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్మధిర నియోజకవర్గంలో భట్టి విక్రమార్క ప్రోత్బలంతో మధిర బోనకల్ చింతకాని మండలాలలో పోలీసులు సిపిఎం పార్టీ కార్యకర్తలపై వాస్తవాలకి విరుద్ధంగా అక్రమ కేసులు బనాయించి భయభ్రాంతులకు గురి చేయాలని చూడడం సరైనది కాదు అని అన్నారు.మధిర నియోజకవర్గం లోని పాతర్లపాడు గ్రామంలో సిపిఎం రాష్ట్ర నాయకులు సామినేని రామారావు హత్య జరిగి రెండు నెలలు గడుస్తున్న హంతకులు ఎవరో పోలీసులకు తెలిసిన తెలియనట్లు నటిస్తూ కానీ హంతకుల కోసం కుటుంబ సభ్యులను పార్టీ కార్యకర్తలను పోలీసులు వేధించటం ఏమిటని ప్రశ్నించారు.గడిచిన పంచాయితీ ఎన్నికల తరువాత డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆయన భార్య మల్లు నందిని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను రెచ్చగొట్టి సిపిఎం పార్టీ కార్యకర్తలపై దాడులు చేయించడం దాడులకు గురైన సిపిఎం పార్టీ కార్యకర్తలకు తలలు పగిలి తీవ్రమైన రక్త గాయాలు అయినా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయటానికి వెళ్తే రక్త గాయాలైన సిపిఎం పార్టీ కార్యకర్తలపై హత్యాయత్నం కేసులు మోపి సెంట్రల్ జైలుకు తరలించడం దాడి చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు దర్జాగా గ్రామాలలో అలజడి సృష్టించడం అలాంటి కాంగ్రెస్ కార్యకర్తలకు బట్టి అండదండలతో పోలీస్ సాయ సహకారాలు అందించడం నియోజకవర్గంలో శాంతిభద్రతలకు తీవ్రమైన విఘాతం కలుగుతున్నప్పటికీ ప్రభుత్వం చేస్తున్న నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడే నాయకులపై ఇలాంటి కేసులు చరిత్రలో కొత్తేమీ కాదని అన్నారు ఇలాంటి కేసులకు భయపడి కమ్యూనిస్టులు చేతులు కట్టుకొని కూర్చొని వాటికి సరైన సమాధానం పోరాటాల ద్వారా చెప్తామని అన్నారు.నియోజకవర్గంలో పెరుగుతున్న హింసకు అక్రమ కేసులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజా పాలన పేరుతో పోలీసు రాజ్యం నడపాలని ప్రయత్నం చేసిన నాయకులు కాలగర్భంలో కలిసిపోయారని మల్లు భట్టి విక్రమార్క వెంటనే ఈ అప్ప ప్రజాస్వామిక పరిపాలనను వేధింపులను ఆపివేయాలని డిమాండ్ చేశారు.పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ మాట్లాడుతూ మధిర నియోజకవర్గానికి ఘనమైన చరిత్ర ఉందని మధిర నుండి శాసనసభ్యులుగా సేవలు అందించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కమ్యూనిస్టు పార్టీ నాయకులు ఎంత మంది పనిచేసిన ప్రజలపై పోలీసులను ఉపయోగించి నిర్బంధాన్ని ప్రయోగించాలని చూస్తే సహించే స్వభావం మధిర ప్రజలకు లేదని గుర్తించాలని అన్నారు.నాటి నైజాం నవాబుల పరిపాలనను వ్యతిరేకిస్తూ సాగిన వీర తెలంగాణ సాయుధ పోరాటానికి పుట్టినిల్లు మధిర, మధిర నుండి అనేక గ్రామాలలో సాయుధ పోరాటంలో పాల్గొని అమరులైన యోధుల చరిత్ర కన్న భూమి ఇది అరాచకాలకు పోలీస్ నిర్బంధాలకు భయపడేవారు మధిరలో లేరని ప్రజాస్వామ్యాన్ని మాత్రమే ప్రజల స్వీకరిస్తారని అధికార అహంకారంతో ప్రవర్తిస్తే ప్రజలు తాగు బుద్ధి చెప్తారని హెచ్చరించారు. పోలీసులను చేతుల్లో ఉంచుకుని చేయని తప్పులకు సిపిఎం పార్టీ నాయకులను కార్యకర్తలను అక్రమ కేసులను బనాయిస్తే గ్రామాల్లో ప్రజలు వాస్తవాలను గ్రహిస్తున్నారని గుర్తుంచుకోవాలని అన్నారు.

### కన్నాల ప్రభుత్వ పాఠశాలలో సావిత్రిబాయి పూలే
## జయంతి వేడుకలు.



పాలకుర్తి మండలం కన్నాల గ్రామం. మన సాక్షి గొంతుక .ఇంపాక్ట్ స్కల్ప్టర్స్ గోదావరిఖని ఆధ్వర్యంలో కన్నాల జిల్లా పరిషత్ హై స్కూల్లో సావిత్రిబాయి పూలే 195 జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.. ఇంపాక్ట్ స్కల్ప్టర్స్ గోదావరిఖని ప్రధాన కార్యదర్శి దేవీ లక్ష్మీనరసయ్య ఆధ్వర్యంలో భారతదేశపు మొదటి చదువులమ్మ సావిత్రిబాయి పూలే మొట్టమొదటి బాలికల స్కూలు స్థాపించారని ఆ మహాతల్లి సేవలు ఈ భారతదేశ చరిత్ర ఉన్నన్ని రోజులు కొన్ని వందల సంవత్సరాల పాటు ఆమె ఘనత ఉంటుందని అన్నారు.. ఈ సందర్భంగా కన్నాల ఓజూ స్కూలులో మహిళా ఉపాధ్యాయురాలు జ్యోతి మేడం ను సత్కరించడం జరిగింది.. బాలికలకు ప్రోత్సాహంగా ఇద్దరు విద్యార్థినిలకు ప్రోత్సాహక నగదు బహుమతి అందించడం జరిగింది.. హెచ్ఎం కమలాకర్ . రఘునందన్ . యువ విద్యార్థి నాయకులు షేరు. ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు..

## అసంపూర్తిగా ఉన్న ఇందిరమ్మ ఇళ్లు (డబుల్ బెడ్ రూమ్) నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి



గోదావరిఖని పట్టణం. మన సాక్షి గొంతుక .గోదావరిఖని కార్పొరేషన్ ఏరియా కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే అభివృద్ధి జరిగిందిరామగుండం శాసనసభ్యులు శ్రీ ఎం ఎస్ రాజ్ ఠాకూర్ స్పష్టీకరణరామగుండం: రామగుండం నియోజకవర్గం లో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో పెండింగ్లో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు& రామగుండం శాసనసభ్యులు శ్రీ రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు శనివారం అసెంబ్లీలో జరిగిన సమావేశంలో ఆయన నియోజకవర్గ అభివృద్ధి గురించి ప్రస్తావించారు. గోదావరి నది పరీవాహక ప్రాంతంలో నిరుపేదలకు ఇళ్ల నిర్మాణం చేపట్టామని... అయితే ప్రతిసారి గోదావరి వచ్చే సమయంలో ఈ నిర్మాణాలు నది వరద నీటితో నిండుకుంటున్నాయని పేర్కొన్నారు. అలా కాకుండా ఈసారి ప్రత్యేక నిధులు కేటాయిస్తే మరమ్మతులు చేసి నిరుపేదలకు అందిద్దామని పేర్కొన్నారు. వైయస్సార్ సర్కారు హయాంలోనే సుమారు 18వేల మందికి ఇళ్ల పట్టాలు ఇచ్చామని గుర్తు చేశారు. అలాగే ఈసారి ఈ ప్రాంతంలో కాంట్రాక్టు కార్మికులు అధికంగా ఉన్నారని.. వారి బతుకుదెరువు కోసం ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేద్దామని పేర్కొన్నారు. ఈ విషయంలో సీఎం రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క పరిశీలించి ఇళ్ల నిర్మాణానికి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని ఆయన ప్రత్యేకంగా కోరారు



### కిచ్చన్నకి నూతన సంవత్సర శుభాకాంక్షలు
## తెలియజేసిన సిహెచ్ యాదయ్య

( మన సాక్షి గొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 03:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని తుక్కుగూడ కేఎల్ఆర్ ఆఫీస్ వద్ద మహేశ్వరం నియోజకవర్గం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య తో పాటు వర్కల యాదగిరి గౌడ్ కెఎల్ఆర్ ని కలిసి శాలువతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో అమీర్పేట్ గ్రామ ఇందిరమ్మ కమిటీ అధ్యక్షులు ఆవుల రఘుపతి హైతాబాద్ రాజేందర్ అమీర్పేట్ గ్రామ శాఖ అధ్యక్షులు కలిసి కిచ్చన్న చేతుల మీదుగా సీఎం రిలీఫ్ ఫండ్ ను కొత్తపల్లి శ్రీశైలం గౌడ్ కు అందజేయడం జరిగింది



100000/-ఆర్థిక సహాయం అందజేసిన బండారి

# లింగం ముదిరాజ్

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామంలో శనివారం ఉదయం అయ్యప్ప స్వాముల మహా పడిపూజ కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించడం జరిగింది అనంతరం అయ్యప్ప స్వామి మాల ధరించిన భక్తులందరూ ఇరుముడులో కట్టుకొని శబరిమల యాత్రకు వెళ్తున్న సందర్భంలో గ్రామ సర్పంచ్ బండారి లింగం ముదిరాజ్ ఆర్థిక సహాయంగా లక్ష రూపాయలని అందజేయడం జరిగింది అయ్యప్ప స్వామి భక్తులందరూ కూడా చాలా జాగ్రత్తగా వెళ్లి రావాలని ఆకాంక్షిస్తూ ఆ భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని గ్రామ సర్పంచ్ బండారి లింగం ముదిరాజ్ ఈ సందర్భంగా తెలియజేశారు

కొమురవెల్లి మల్లికార్జున స్వామి ని దర్శించుకున్న

# దేవాదాయ ధర్మాదాయ శాఖ అడిషనల్ కమిషనర్ శ్రీనివాసరావు




మన సాక్షి గొంతుక, కొమురవెల్లి: సిద్దిపేట జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి వారి దేవాలయానికి తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ అడిషనల్ కమిషనర్ శ్రీనివాసరావు శనివారం రోజు దేవాలయానికి వచ్చి స్వామి వారి దర్శనం చేసుకొని ప్రత్యేక పూజలు చేసుకొని జనవరి 18 వ తేదీ నుండి మొదలయ్యే జాతర బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని జాతర సందర్భంగా వచ్చే భక్తుల సౌకర్యం కొరకు ఈవో వెంకటేష్ కి సూచనలు చేశారు. దేవాలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని దేవాలయాల అభివృద్ధికి భక్తులే ముఖ్యమని తెలిపారు. దేవాలయంలో ఆలయ అర్చకులు స్వామివారి ప్రసాదం, శేష వస్త్రం వేద ఆశీర్వచనం అందించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున్ ఏఈఓ బుద్ధి శ్రీనివాస్ ఆలయ పర్యవేక్షకులు చంద్రశేఖర్, అకౌంటెంట్ శంకర్, కంప్యూటర్ ఆపరేటర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.



# శోక సంద్రంలో మునిగిన వెల్దుర్తి ప్రజలు

కుటుంబ సభ్యులను పరామర్శించిన పార్టీ నేతలు

మెదక్ జిల్లా ప్రతినిధి మనసాక్షి జనవరి 3 వెల్దుర్తి మండల కేంద్రంలో మాజీ వైస్ ఎంపీపీ అంగడిపేట సుధాకర్ గౌడ్ కుమారుడు యెల్లందర్ గౌడ్ మరణించారు వారి మృతదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జి రాజి రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ సుహాసిని రెడ్డి గార్లుఈ కార్యక్రమంలో వెల్దుర్తి మాజీ ఎంపీపీ నరేందర్ రెడ్డి, శివ్వంపేట్ మండల అధ్యక్షులు సుదర్శన్ గౌడ్, వెల్దుర్తి మండల అధ్యక్షులు మహేశ్వర్ రెడ్డి, సర్పంచుల ఫోరమ్ అధ్యక్షుడు సంధ్యా రామకృష్ణారావు సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి,రాధకృష్ణ గౌడ్, దుర్గేశ్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొనారు

# బట్టి విక్రమార్క ఆ ప్రజాస్వామికంగా హింసాత్మకంగా వ్యవహరించిన వ్యక్తి కాదు



మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్ మధిర కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నూతి సత్యనారాయణ కామెంట్స్ ఖమ్మం జిల్లాలో హత్య రాజకీయాలకు పెట్టిందే పేరు సిపిఎం పార్టీ.భట్టి విక్రమార్క ను ఎంత దిగజార్చాలని చూసినా అంతకు అంత ఎదుగుతాడు.రాష్ట్రంలోనే భట్టి విక్రమార్కకు శాంతి కాముకుడు అనే పేరు ఉంది.భట్టి విక్రమార్క ఆ ప్రజాస్వామికంగా హింసఆత్మకంగా వ్యవహరించిన వ్యక్తి కాదు.శాంతియుతంగా గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా ముందుకు పోతున్న మహోన్నతమైన వ్యక్తి భట్టి విక్రమార్క రాష్ట్రానికే ఉప ముఖ్యమంత్రిగా ఉండి అభివృద్ధికి దిక్సూచిగా ఉన్న భట్టి విక్రమార్కపై ఈ విధంగా మాట్లాడటం సరైన పద్ధతి కాదు.గతంలో సిపిఎం అధికారంలో ఉన్న సమయంలో ప్రతి గ్రామంలో దిమ్మెలు ఉండేవని కొన్ని గ్రామాల్లో హత్యలు జరిగేవి.మధిర నియోజకవర్గంలో కొన్ని గ్రామాల్లో పెళ్లికి పిల్లలను ఇవ్వాలంటేనే ఆనాడు భయపడే పరిస్థితి ఉంది.నేడు మధిర నియోజకవర్గం అంతా అభివృద్ధి తో ముందుకు పోతుంది.ఆ రోజుల్లో రాత్రిపూట బస్సు దిగి గ్రామాలకు వెళ్లాలంటే ప్రజల భయపడేవారు కానీ నేడు ఆ పరిస్థితి లేదు.నియోజకవర్గానికి భట్టి వందల కోట్ల రూపాయల నిధులు తీసుకొచ్చి విద్యా వైద్యం పై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారు.ఇప్పటికైనా సిపిఎం పార్టీ వాళ్లు ఆలోచించి అభివృద్ధికి సహకరించాలని సూచించారు.ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ పట్టణ అధ్యక్షులు మిరియాల రమణగుప్త,మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు యన్నం కోటేశ్వరరావు,కర్నాటి రామారావు,పారుపల్లి విజయ్,తన్నేరు రామకృష్ణ, మునుగోటి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు

# సావిత్రిబాయి పూలే



మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం: దేశంలోనే తొలి మహిళ ఉపాధ్యాయురాలిగా,సంఘ సంస్కర్తగా సావిత్రిబాయి పూలే అందించిన సేవలు చిరస్మరణీయమని రిటైర్డ్ జిహెచ్ఎం, ఎంఈఓ పి మహేందర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల హక్కుల కోసం తన వంతు కృషి చేశారని తెలిపారు. మహనీయులను ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరూ వారి ఆశయ సాధన దిశగా కృషి చేయాలని తెలిపారు. 19వ శతాబ్దంలో మన దేశంలో మహిళలకు చదువు నేర్పించేందుకు ఎన్నో అవాంతరాలను ఎదుర్కొని మహాత్మా జ్యోతిరావు పూలే విశేష కృషి చేయగా, ఆయన సహకారంతో సావిత్రిబాయి పూలే 1848లో పూణేలో మహిళలకు మొట్టమొదటి పాఠశాలను ఏర్పాటు చేసి విద్యా బోధన చేశారన్నారు.

# పాల్వాయి విద్యార్థుల మేధస్సుకు గుర్తింపు:



మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:గ్రామీణ ప్రాంత విద్యార్థుల ఆలోచనలకు పదును పెడితే అద్భుతాలు సృష్టించవచ్చని పాల్వాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు నిరూపించారు. వారు రూపొందించిన "బియ్యంలోని వ్యర్థాలను వేరు చేసే స్వయం చాలిత నమూనా" రాష్ట్ర స్థాయి విజ్ఞాన మేళాకు ఎంపికై అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. పాఠశాల స్థాపించిన నాటి నుండి ఇప్పటి వరకు ఒక ప్రయోగం రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం ఇదే తొలిసారి కావడంతో పాఠశాలలో పండుగ వాతావరణం నెలకొంది.సాధారణంగా గృహిణులు బియ్యం వండే ముందు వాటిలోని రాళ్లు, పొట్టును వేరు చేయడానికి ఎంతో సమయం వెచ్చిస్తుంటారు. ఈ సమస్యకు పరిష్కారంగా విద్యార్థులు తమ మేధస్సుతో ఒక యంత్రాన్ని తయారు చేశారు. విద్యుత్ సహాయంతో నడిచే ఈ పరికరం, బియ్యంలోని వ్యర్థాలను అతి తక్కువ సమయంలో వేరు చేసి స్వచ్ఛమైన బియ్యాన్ని అందిస్తుంది. విద్యార్థుల ఈ వినూత్న ఆలోచనను ఎంపిక కమిటీ సభ్యులు ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు. విజయలక్ష్మి.. గైడు.టీచర్ శ్రీనివాస్. మాట్లాడుతూ.. విద్యార్థులు తమలోని సృజనాత్మకతను వెలికితీసి ఈ ప్రయోగాన్ని అద్భుతంగా తీర్చిదిద్దారని కొనియాడారు. మార్గదర్శక ఉపాధ్యాయుల ప్రోత్సాహం, విద్యార్థుల కృషితోనే ఈ విజయం లభించిందని తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ ఉత్తమ ప్రతిభ కనబరిచి మన ప్రాంత కీర్తిని చాటాలని ఆకాంక్షించారు. ఈ విజయం పట్ల గ్రామస్తులు, విద్యా కమిటీ సభ్యులు విద్యార్థులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు..



# అక్రమ కేసులతో బెదిరింపులు తాత్కాలికం లింగాల కమల్ రాజు

మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్బోనకల్ మండలం ఆళ్లపాడు గ్రామంలో ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓటమికి తట్టుకోలేక బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలపై దాడులు చేసి అధికారాన్ని అడ్డం పెట్టుకొని అక్రమంగా కేసులు బనాయించటాన్ని జెడ్పీ మాజీ చైర్మన్ లింగాల కమల్ రాజు తీవ్రంగా ఖండించారు.ఆయన బోనకల్లు మండలం ఆళ్ళపాడు గ్రామంలో పర్యటించి అక్రమంగా కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేస్తున్న కుటుంబాలను పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.స్థానిక నాయకులు తో కలిసి ఆ గ్రామంలో పర్యటించారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరావు,మాజీ జడ్పీటీసి బాణోత్ కొండ,మండల కార్యదర్శి మోదుగుల నాగేశ్వరావు,బిఆర్ఎస్ మండల నాయకులు పార ప్రసాద్,ఎస్సి సెల్ నాయకులు గద్దల వెంకటేశ్వర్లు,అల్లపాడు సర్పంచ్ తెల్లబోయిన నాగేశ్వరావు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు చుక్కరావు, యువజన నాయకులు సుభాని తదితరు పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు హాజరైనారు.

# తహసిల్దార్ నాగార్జునను కలిసిన లైసెన్స్డ్ సర్వేయర్లు



మన సాక్షి రాయికల్ ప్రతినిధి/ రమాపతి రావు రాయికల్ మండలంలోని మండల రెవెన్యూ కార్యాలయంలో ఎల్.ఎస్.ఎస్ 40 రోజుల అప్రెంటిషిప్ పూర్తయిన సందర్భంగా సర్వేయర్ నరేందర్ తో పాటు, లైసెన్స్ సర్వేయర్లు మండల రెవెన్యూ అధికారి నాగార్జున ను కలవడం జరిగింది. అందుకుగాను తహసిల్దార్ నాగార్జున భూభారతి (రెవెన్యూ శాఖ),సర్వే డిపార్ట్మెంట్, రిజిస్ట్రేషన్ డిపార్ట్మెంట్ లలో మీ యొక్క పాత్ర కీలకమని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో లైసెన్సుడు సర్వేయర్లు సూర్యం,శరత్,ప్రభాస్,ఋషికేష్ మణితేజ,రాశీసింగ్ తదితరులు పాల్గొన్నారు

# స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం




**మెదక్ జిల్లా ప్రతినిధి మనసాక్షి జనవరి 3 కలెక్టరేట్** కార్యాలయంలో సావిత్రిబాయి పూలే 195 జయంతి సందర్భంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయుల తో కలిసి జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన గావించి సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ .మహిళలకు, ఆడబిడ్డల చదువు కోసం సావిత్రిబాయి పూలే చేసిన విశేష సేవలకు గాను ప్రతి ఏటా జనవరి 03న వారి సేవలు స్మరించుకుంటూ అధికారికంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకుంటున్నామని గుర్తు చేశారునేటి సమాజంలో ప్రతి సామాన్యుడికి , మహిళలకు చదువు ప్రాముఖ్యతను చాటి చెప్పిన వీర వనిత సావిత్రిబాయి పూలే ,అన్నారు సమాజ చైతన్యం విద్యా ద్వారా సాధ్యపడుతుందని మహిళలు విద్యను అభ్యసించి మహిళా ఉపాధ్యాయునిలగా అనేక రంగాల్లో చరిత్రపుటల్లో తమదైన స్థానాన్ని సంపాదించుకున్నారని వివరించారు. ఎందరో మహిళా మణులు విద్యా ద్వారా ఉపాధ్యాయులుగా అనేక రంగాలలో ప్రథమ స్థానంలో ఉన్నారన్నారు.మహిళల చదువు, వారి అభ్యున్నతి, మహిళా టీచర్ల గురించి, వారు విద్యను అభ్యసించి మరొకరికి విద్యాబోధన చెప్పవచ్చు అని చెప్పిన వీరవనిత సావిత్రిబాయి పూలే అని గుర్తు చేశారు.ఎంతోమంది త్యాగదనుల ఫలితమే మనకు స్వాతంత్ర్యం సిద్ధించిందని తెలిపారు. సమాజ చైతన్యంలో మహిళ యొక్క భాగస్వామ్యాన్ని గుర్తు చేస్తూ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్ ,జిల్లా విద్యాశాఖ అధికారి విజయ, జెడ్పి సీఈఓ ఎల్లయ్య,డిపిఓ యాదయ్య, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి,మహిళా ఉపాధ్యాయులు, విద్యా శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## మండల్ టాపర్ కి 25000/- రూపాయలు కోళ్ల
# పడకల్ సర్పంచ్ చెంపంగి ప్రవీణ్





**( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 03:)**రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని కోళ్ల పడకల గ్రామంలో నూతనంగా గెలుపొందిన సర్పంచ్.. చెంపంగి ప్రవీణ్ మాట్లాడుతూ... సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలలో పాల్గొన్న సర్పంచ్ చిన్నారులను ఉద్దేశించి మాట్లాడుతూ మండల టాపర్గా ఎవరైతే పదవ తరగతి లో వస్తారో వాళ్లకి నేను సవాల్ గా చెప్తున్నాను అంటూ పిల్లల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతూ.. టాపర్ గా వచ్చిన ప్రతి ఒక్కరికి 25వేల రూపాయల బహుమతిగా ఇస్తానని తెలియజేస్తూ.. నా సర్పంచ్ కాలం ముగిసే సమయానికి కొంతమందిని ఉన్నతస్థాయికి తీసుకెళ్తానని అదేవిధంగా పోలీస్ శాఖలో ఆసక్తి ఉన్నవారికి ప్రతి ఒక్కరి కి ఎంపిక చేయడానికి సరైన మౌలిక సదుపాయాలు కల్పిస్తానని అదేవిధంగా ప్రతి విద్యార్థికి కష్టపడి చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులను ఉన్నత శిఖరాలను చేరుకునే విధంగా సహకరిస్తానని గ్రామ సర్పంచ్.. చెంపంగి ప్రవీణ్ తెలియజేశారు



## భవిష్యత్తు కోసం కళాశాలలో చేరితే వేధింపుల
## మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్

**మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:**భారతీయ జనతా పార్టీ ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ బిజెపి మున్సిపల్ అధ్యక్షులు ముత్యాల మహేందర్ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం మున్సిపల్ పరిధిలో ఉన్న గురునానక్ కళాశాలలో ఇటీవల ప్రథమ సంవత్సరం విద్యార్థి ఆత్మహత్య చేసుకోవడం పట్ల కళాశాల ముందు మహాధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మాజీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ పాల్గొని మాట్లాడుతూ కోటి కళలతో తల్లిదండ్రుల ఆశలతో విద్యార్థుల భవిష్యత్తు కోసం కళాశాలలో చేరితే యాజమాన్యం వేధింపులకు తాళలేక విద్యార్థి ఆత్మహత్య చేసుకోవడం చాలా బాధాకరమైన విషయమని అన్నారు. తక్షణమే యాజమాన్యం పూర్తి బాధ్యతలు వహిస్తూ బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని రాబోయే కాలంలో యాజమాన్యం తీరు మార్చుకోకపోతే తీవ్రమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని తెలియజేశార. ఈ కార్యక్రమంలో పోరెడ్డి నరసింహారెడ్డి, పోరెడ్డి అర్జున్ రెడ్డి, ఇబ్రహీంపట్నం మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు ముత్యాల భాస్కర్, నాయని సత్యనారాయణ, టేకుల రామ్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు జక్కా రవీందర్ రెడ్డి, నారాయణ యాదవ్, ఎస్సీ మోర్చా నాయకులు రమేష్, మహిళా మోర్చా నాయకులు యువమోర్చా నాయకులు మండల బిజెపి అధ్యక్షులు మున్సిపల్ అధ్యక్షులు బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రికి నూతన శుభాకాంక్షలు తెలియజేసిన
# కొలన్ కూడా గ్రామ సర్పంచ్




**( మన సాక్షి గొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 03:)** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం కేంద్రం లోని కులానికి కూడా గ్రామానికి చెందిన కలిసిన కోలాన్ గూడ గ్రామ పాలకవర్గంమహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని మహాత్మా సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా కొలనుగూడ సర్పంచ్ గోరికల బీరప్ప, ఉప సర్పంచ్ బండ వేణు, గ్రామ మాజీ సర్పంచ్ ఆదర్ల గీతేశ్వరిగణేష్,వార్డు సభ్యులు ఆదర్ల వెంకటేష్,ఆదర్ల సువాసిని, ఆదర్ల శ్రీకాంత్ టిఆర్ఎస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ కర్రె బాలకృష్ణ కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. నూతనంగా ఏర్పడిన పాలకవర్గాన్ని అభినందించారు .గ్రామ అభివృద్ధికి పాటుపడాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు యూత్ మెంబర్స్ బత్తుల పద్మజరెడ్డి, గొర్రెకెల అనిత,వేల్పుల శ్రీనివాస్,ఆదర్ల శ్రీకాంత్, బాలాపురం రవి,వేల్పుల మల్లేష్, వేల్పుల కుమార్, ఆదరణ వినోద్,విక్రమ్, మధు తదితరులు పాల్గొన్నారు.

## శంకర్‌పల్లి ఎస్సీ బాలికల వసతి గృహంలో ఘనంగా
# సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



**మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి):** శంకర్‌పల్లి ఎస్సీ బాలికల వసతి గృహంలో శనివారం సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు విద్యార్థుల సమక్షంలో, వార్డెన్ జయప్రద ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. అనంతరం హాస్టల్ వార్డెన్ జయప్రద సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జయప్రద మాట్లాడుతూ భారతదేశ తొలి మహిళ ఉపాధ్యాయురాలు అని తెలిపారు. సావిత్రిబాయి పూలే అడుగుజాడల్లో ప్రతి మహిళ నడవాలని హాస్టల్ వార్డెన్ జయప్రద పిలుపునిచ్చారు.



## ప్రాథమిక పాఠశాల ముందు చెత్త వేస్తున్న
# పట్టించుకోని అధికారులు



**మన సాక్షి గొంతుక ప్రతినిధి ఆదిభట్ల:**ఆదిబట్ల సర్కిల్ కొంగరకలాన్ గ్రామం డివిజన్ (54) ప్రాథమిక పాఠశాల ముందు చెత్త వేస్తూన్నా పట్టించుకొని ప్రభుత్వ అధికారులని బీఎస్పీ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం బంగరిగల్ల మహేందర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూపాఠశాల ముందు చెత్త వేయడం వల్ల రకరకాల దోమలు క్రిమి కిటకాలు కుట్టి పిల్లలు అనారోగ్యానికి గురి అవుతున్నారని, గ్రామస్తులు కూడా అక్కడ చెత్త వేయరాదని తెలిపారు.వెంటనే అధికారులు స్పందించి ఆదిబట్ల సర్కిల్ డ్యూపూటి కమిషనర్ చెత్త శుభ్రం చేయించాలని ప్రాథమిక పాఠశాల ముందు చెత్త వేయకుండా చూడాలని బహుజన్ సమాజ్ పార్టీ తరుపున కొరారు.



## భువనగిరి పార్లమెంట్ ఇన్చార్జి క్యామ మల్లేష్ కు
# నూతన సంవత్సర శుభాకాంక్షలు

**మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:**బిఆర్ఎస్ పార్టీ భువనగిరి పార్లమెంట్ ఇన్చార్జి క్యామ మల్లేష్ ను శనివారం తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన యాచారం మాజీ జెడ్పిటిసి చిన్నోళ్ల జంగమ్మ యాదయ్య.

## 60000/- సీఎం రిలీఫ్ జంగమ్మ కుటుంబానికి
# అందజేసిన కేఎల్ఆర్



**(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 03:)** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలోని ఆనె మౌని జంగమ్మ కుటుంబానికి 60 వేల రూపాయల సీఎం రిలీఫ్ చెక్కుని కెఎల్ఆర్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది.. ఈ యొక్క కార్యక్రమంలో..కొలను గూడ గ్రామ శాఖ అధ్యక్షుడు బండ వేణుగోపాలకృష్ణ, ఉపాధ్యక్షులు వేల్పుల శేఖర్ యాదవ్, మైనార్టీ అధ్యక్షుడు సయ్యద్ సలీం, బండ దేవేందర్, ఆదరణ నరసింహ, ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు,




## కాంగ్రెస్ పార్టీ 16వ డివిజన్ ముఖ్య
# కార్యకర్తల సమావేశం...

**మన సాక్షి గొంతుక/తొర్రూరు జనవరి 3.**తొర్రూర్ మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డు మాజీ కౌన్సిలర్ బిజ్జాల మాధవి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సన్నాక సమావేశం నిర్వహించగా ఈ కార్యక్రమానికి వార్డు ముఖ్య నాయకులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భారీ సంఖ్యలో హాజరైనారు, ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాన్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆశీస్సులతో డివిజన్ లో ఉన్న సమస్యలను పరిష్కరించుకొని, డివిజన్ ను అన్ని విధాల అభివృద్ధి చేసుకుందామని అన్నారు. 16వ డివిజన్ నుండి కాంగ్రెస్ పార్టీ నిర్ణయించిన అభ్యర్థిని ని అఖండ మెజార్టీతో గెలిపించాలని అనిల్ కుమార్ కార్యకర్తలను కోరినారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముత్తినేని సోమేశ్వరరావు, పోనుగోటి సోమేశ్వరరావు, తోరూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, మాజీ వైస్ చైర్మన్ జినుగా సురేందర్ రెడ్డి,తొర్రూర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సోమా రాజశేఖర్, మాజీ సర్పంచులు చాపల బాపురెడ్డి, పెదగాని. సోమయ్య, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్ వార్డు ముఖ్య నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు

## పాల్గొన్న సర్పంచ్ పగడాల పున్నమ్మ - సైదులు

**మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జున సాగర్** నియోజకవర్గం తిరుమలగిరి సాగర్ మండలం ప్రభుత్వ పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ వేడుకల్లో తిరుమలగిరి సాగర్ సర్పంచ్ పగడాల పున్నమ్మ - సైదులు పాల్గొనడం జరిగింది.

# పీఆర్టీయూ టీఎస్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



**మన సాక్షి గోంతుక న్యూస్ ప్రతినిధి,మహమ్మదాబాద్:**మహమ్మదాబాద్ మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం పీఆర్టీయూ టీఎస్ (గ్రాఞఖ ఋా) ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను జిల్లా, రాష్ట్ర నాయకులు, ప్రజాప్రతినిధులు ఘనంగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మండల పీఆర్టీయూ టీఎస్ అధ్యక్షులు బీజం భీంరెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, జిల్లా అధ్యక్షులు మదన్మోహన్ యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు బుచ్చా రెడ్డి పాల్గొన్నారు. అలాగే మహమ్మదాబాద్ గ్రామ సర్పంచ్ రామ్ లాల్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కే.ఎం. నారాయణ, మాజీ ఎంపీపీ శాంతి, మండల విద్యాధికారి రాజు నాయక్ హాజరయ్యారు.రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు జి. సురేందర్ రెడ్డి, బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు షమి , పాండురంగారెడ్డి, పీడీ శ్రీనివాస్ రెడ్డి, విజయ భాస్కర్ రెడ్డి, శంకర్, మండల గౌరవ సలహాదారు రవీందర్ రెడ్డి, జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి గీత, రాష్ట్ర నాయకులు విజయ్ కుమార్ గౌడ్, పందు గౌడ్, తిరుపతి రెడ్డి, బాలరాజ్ గౌడ్, ఖాదర్, రాము, హనుమంతు, గడ్డం వెంకటేష్, మంజుల, వనజలత, రమేష్, వెంకట్, బసయ్య, మల్లేష్ తదితర ఉపాధ్యాయులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా జిల్లా టీఆర్‌టీయూ టీఎస్ అధ్యక్షులు మదన్మోహన్ యాదవ్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జీపీఎఫ్ పార్ట్ ఫైనల్, మెడికల్ బిల్లులు, సలెండర్ లీవులు, డీఏలు, పీఆర్‌సీ సహా ఉపాధ్యాయులకు రావలసిన అన్ని ఆర్థికపరమైన బకాయిలను తక్షణమే విడుదల చేయాలని పిఆర్‌టీయూ టీఎస్ మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షునిగా ప్రభుత్వాన్ని కోరారు. పీఆర్‌టీయూ టీఎస్ సంఘం ఎల్లప్పుడూ ఉపాధ్యాయుల హక్కుల పరిరక్షణ, విద్యా ప్రమాణాల అభివృద్ధి, సామాజిక బాధ్యతల నిర్వహణలో ముందుండి ఆదర్శంగా నిలుస్తోందని తెలిపారు. ఆ మహత్తర లక్ష్యాలను గుర్తు చేస్తూ ఉపాధ్యాయులకు దిశానిర్దేశం చేసే విధంగా ఈ నూతన సంవత్సర క్యాలెండర్‌నుల రూపొందించామని చెప్పారు.



## వల్లూరు గ్రామ ఉప సర్పంచ్ నీ సన్మానించిన నాయి బ్రాహ్మణ( మంగలి) జిల్లా ఉపాధ్యక్షులు ఆంజనేయులు

**చేగుంట మన సాక్షి గొంతుక ప్రతినిధి స్టాలిన్ నర్సింలు జనవరి 3** నార్సింగ్ మండలం వల్లూరు గ్రామ ఉపసర్పంచ్ శ్రీమతి మియాపురం రేఖ మధు ను నాయి బ్రాహ్మణ ( మంగలి) జిల్లా ఉపాధ్యక్షులు నడిగోప్ప ఆంజనేయులు శాలువాతో సన్మానం చేసినారు. వారు మాట్లాడుతూ వల్లూరు గ్రామ ప్రజలకు మా నాయి బ్రాహ్మణ బిడ్డను వార్డు మెంబర్గా గెలిపించినందుకు ఉపసర్పంచిగా చేసినందుకు సర్పంచికి వార్డు మెంబర్లకి గ్రామ ప్రజలందరి ధన్యవాదాలు అని అన్నారు. ఈ కార్యక్రమంలో చేగుంట నాయి బ్రాహ్మణ అధ్యక్షులు మధు, ఉపాధ్యక్షులు మహేష్, కోశాధికారి కుమార్, సంఘ సభ్యులు ఎం శ్రీనివాస్, ఎన్ నాగార్జున, ఎన్ హరిబాబు, ఎన్ కృష్ణ, ఎన్ శ్రీకాంత్, ఎం హేమంత్, ఏ ఆంజనేయులు, టీ పాండు, ఎం నరసింహులు, ఇతరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ 16వ డివిజన్ ముఖ్య కార్యకర్తల సమావేశం...




**మన సాక్షి గొంతుక/తొర్రూరు జనవరి 3.**తొర్రూర్ మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డు మాజీ కౌన్సిలర్ బిజ్జాల మాధవి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సన్నాక సమావేశం నిర్వహించగా ఈ కార్యక్రమానికి వార్డు ముఖ్య నాయకులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భారీ సంఖ్యలో హాజరైనారు, ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాన్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆశీస్సులతో డివిజన్ లో ఉన్న సమస్యలను పరిష్కరించుకొని, డివిజన్ ను అన్ని విధాల అభివృద్ధి చేసుకుందామని అన్నారు. 16వ డివిజన్ నుండి కాంగ్రెస్ పార్టీ నిర్ణయించిన అభ్యర్థిని ని అఖండ మెజార్టీతో గెలిపించాలని అనిల్ కుమార్ కార్యకర్తలను కోరినారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముత్తినేని సోమేశ్వరరావు, పోనుగోటి సోమేశ్వరరావు, తోరూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, మాజీ వైస్ చైర్మన్ జినుగా సురేందర్ రెడ్డి,తొర్రూర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సోమా రాజశేఖర్, మాజీ సర్పంచులు చాపల బాపురెడ్డి, పెదగాని. సోమయ్య, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్ వార్డు ముఖ్య నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## చేగుంట లోని విశ్రాంత ఉద్యోగుల భవనం లో నూతన పాలక వర్గానికి సన్మానం

**చేగుంట మన సాక్షి గొంతుక ప్రతినిధి స్టాలిన్ నర్సింలు జనవరి 3** మెదక్ జిల్లా చేగుంట పట్టణ కేంద్రంలోని విశ్రాంత ఉద్యోగుల భవనంలో నేడు అధ్యక్షులు కరణం నర్సింలు ఆధ్వర్యంలో నూతన పాలకవర్గాన్ని ఆహ్వానించి వారికి సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్, ఉప సర్పంచ్ మొహమ్మద్ రఫిక్, గ్రామ వార్డ్ సభ్యులు, విశ్రాంతి ఉద్యోగులు సంఘం అధ్యక్షులు కరణం నర్సింలు, ప్రధాన కార్యదర్శి,సూర్య ప్రకాష్, దొడ్ల రామచందర్, తాళ్లపల్లి రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

## గురువన్నపేట పాఠశాలలో ఘనంగా సావిత్రిబాయి పూలే 195 వ జయంతి




**మన సాక్షి గొంతుక కొమురవెల్లి :**భారతదేశం మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతిని గురువన్నపేట పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ సావిత్రిబాయి మహారాష్ట్రలోని సతార జిల్లా, ఖండాల తాలూకాలోని నయాగవ్ అనే చిన్న గ్రామంలో జన్మించారు. 9 ఏళ్లు ఉన్నప్పుడు 13 ఏళ్ల వయసున్న జ్యోతిరావు పూలతో వివాహం జరిగింది. జ్యోతిరావు పూలే తన భార్యకు విద్య నేర్పితే సమాజం మార్పు సాధ్యమని చదువు నేర్పారు. దేశంలోనే మొట్టమొదటి టీచరుగా ఆమె అర్హత పొందారు. బడుగు బలహీన వర్గాల స్త్రీలకే కాకుండా బ్రాహ్మణ స్త్రీలకు చదువు చెప్పారు. సావిత్రిబాయి పాఠశాలకు వెళ్లే దారిలో ఆమె పడ్డ కష్టాలు వర్ణనాతీతశీ ఆమె పాఠశాలకు వెళ్లేటప్పుడు తన సంచిలో ఒక పాత చీర పెట్టుకొని వెళ్లేవారు దారిలో జనాలు వేసిన పేడతో కట్టుకున్న చీరే పాడైపోతే స్కూలుకి వెళ్లి వేరే చీర కట్టుకొని పాఠాలు చెప్పేవారు మళ్లీ ఇంటికి వచ్చేటప్పుడు పాడైన చీర కట్టుకునేవారు. ఆమె జీవితమే మనందరికీ ఆదర్శం అన్నారు. అనంతరం పాఠశాలలో పనిచేసే టీచర్లకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, వార్డ్ మెంబర్లు, పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి



**చేగుంట మన సాక్షి గొంతుక ప్రతినిధి స్టాలిన్ నర్సింలు జనవరి 3** చేగుంట మండలంలోని ప్రాథమిక పాఠశాల రెడ్డిపల్లి లో సావిత్రిబాయి పూలె జయంతి ని పురస్కరించుకొని ఆమె చిత్రపటానికి పూలమాలేసి, ఆ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా తపస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవాత్ సురేష్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే 195 జయంతి సందర్భంగా భారతీయ సంఘ సంస్కర్తగా, మొదటి ఉపాధ్యాయినిగా అనేక సేవలు అందించిందని,ఆమె తన భర్తతో కలసి 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించింది అని వారు అన్నారు. ఆమెను ఆదర్శంగా తీసుకొని నేటి మహిళలందరూ కూడా ఉన్నత స్థాయిలో ఉండాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో చల్లా లక్ష్మణ్, చల్లా రామకృష్ణ, సుమతి, రజిని, సుమలత, మౌనిక తదితరులు పాల్గొన్నారు